www.prajasakti.com
ప్రజాశక్తి
5
ఆదివారం 23 జులై 2023
తిరుపతి

ఎస్‌వీ వైద్య కళాశాలలో 'ప్రపంచ మెదడు దినోత్సవం'

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రుయా ఆసుపత్రి జీరియాట్రిక్ వార్డ్ లో రోగులకు ప్రపంచ మెదడు దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ మన మెదడును చాలా జాగ్రత్తగా చూసు కోవాలన్నారు. వయోవృద్ధుల వార్డులో నరాల వ్యాధిగ్రస్తులు, మూర్ఛతో బాధపడుతున్న రోగులకు వారి అటెండెంట్లకు, వైద్య, నర్సింగ్ పారామెడికల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. న్యూరాలజీ విభాగ అసిస్టెంట్ ప్రొఫె సర్ డాక్టర్ టి.రాజేశ్వరి, రుయా ఆస్పత్రి ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాధా, ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ , డాక్టర్ వసుంధర దేవి, ఎస్‌వి వైద్య కళాశాల పిఆర్వో వీరకిరణ్ పాల్గొన్నారు.

మణిపూర్ హత్యాకాండ మోడీ పాపమే

●శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ ●జిల్లావ్యాప్తంగా నిరసనల హోరు

శ్రీకాళహస్తిలో...

పాకాలలో..

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి, యంత్రాంగం

మణిపూర్ రాష్ట్రంలో మైనార్టీలపై జరుగుతున్న హింస, హత్యాకాండ పాపం దేశ ప్రధాని మోడీదేనని శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు తేల్చి చెప్పారు. మతం ముసుగులో కొందరు హిందూత్వ వాదులు మైనార్టీ మహిళలను చెరబడుతున్న తీరు భరత జాతికే కళంకమని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్‌క్లబ్‌లో మణిపూర్ అల్లర్లపై మీడియా సమావేశం నిర్వహించి తీవ్రంగా ఖండించారు. ఆ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సుందర రాజు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్ళు గడిచిపోతున్నా మైనార్టీలకు ఇంకా స్వాతంత్రం రాలేదన్నారు. క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ మహిళలు ఇంకా స్వేచ్ఛగా వీధుల్లోకి వచ్చి తిరిగే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా మణిపూర్ లో మైనార్టీ మహిళలపై హింసాత్మక ఘటనలే ఇందుకు తార్కాణమన్నారు. ఇదేనా మహాత్ముడు గాంధీ కోరుకున్న స్వాతంత్రమని ప్రశ్నించారు. మణిపూర్ లో కుకీలు, మైతేయి తెగల మధ్య అల్లర్లు చెలరేగి రెండు నెలలు దాటి పోతున్నా, ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నా, మైనార్టీ మహిళలను చెరచబడుతున్నా మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఎన్నికల్లో అబద్ధపు హామీలిచ్చి బీజేపీ ప్రభుత్వం ఆ రెండు తెగల మధ్య హింసను సష్టించి బీజేపీ ప్రభుత్వం రాజకీయ లబ్ది పొందాలని చూస్తోందన్నారు. ఆ క్రమంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి సుమారు 150కి పైగా చర్చిలను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ అల్లర్లకు సత్వరమే అడ్డుకట్ట వేయాలని సాక్షాత్తు సుప్రీం కోర్టే చెబుతున్నా కేంద్రం ఎందుకు చర్యలు చేపట్టడం లేదన్నారు. చివరకు ఇంటర్నెట్ సేవలు బంద్ చేసి, మీడియా కళ్ళు గప్పి కేంద్రం ఈ హత్యాకాండను ప్రేరేపిస్తోందని ఆరోపించారు. లౌకిక రాజ్యాంగ చెప్పుకుంటున్న భారత దేశంలో మైనార్టీలపై ఈ తరహా దాడులు చేయించడం అప్రజాస్వామికమన్నారు. ఇకనైనా కేంద్రం స్పందించి మణిపూర్ అల్లర్లకు అడ్డుకట్ట వేసి మైనార్టీలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. జీవమణి, ఆంబ్రోస్, రవి డానియల్, రఘు రాఫాయెల్, లాంజరస్ తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజనుల స్త్రీలపై దాడులను అరికట్టాలి

పాకాలలో.. దళిత బహుజనుల స్త్రీలపై జరిగే దాడులను అరికట్టాలని అంబేద్కర్ భవన అధ్యక్షుడు ఆనందయ్య అన్నారు. స్థానిక అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో శనివారం క్యాండిల్ ర్యాలీ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు, బాబ్జి, ఆది కేశవులు, శ్రీనివాసులు, జయభాల, రామకష్ణయ్య, గణేష్, రెడ్డప్ప, ప్రభాకర్, జ్యోతి, విజయమోహన్ రెడ్డి, రామ్మూర్తి, శివ పాల్గొన్నారు.

రేణిగుంటలో...

రేణిగుంటలో... గిరిజన తెగల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి హింసకు పాల్పడుతూ ఇద్దరు మహిళలను రోడ్డుపై నగ్నంగా ఊరేగించి సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన నిందితులను చట్ట ప్రకారం ఉరి తీయాలని సిపిఎం, ఐద్వా సంయుక్త ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి కె.హరినాథ్, ఐద్వా నాయకురాలు సత్యశ్రీ మాట్లాడుతూ బిజెపికి చెందిన ఆర్ఎస్ఎస్, హిందుత్వ శక్తులు కలిసి రిజర్వేషన్ పేరుతో గిరిజన తెగల మధ్య చిచ్చు పెట్టి ఆనందిస్తున్నాయన్నారు. మహిళలపై జరిగే అత్యాచారాలను పెద్ద విషయం చేయడం ఏంటని మణిపూర్ ముఖ్యమంత్రి మాట్లాడటం దుర్మార్గమన్నారు. సిఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్‌చేశారు. దిలీప్‌బాషా, రాజశేఖర్, నరసింహారెడ్డి, వెంకటరమణ, ఈశ్వరమ్మ, సుజాత, ధరణి, పోలమ్మ పాల్గొన్నారు.

గూడూరులో.. మణిపూర్ రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడంలో కేంద్రప్రభుత్వం వైఫల్యం చెందిందని కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పంటా శ్రీనివాసులురెడ్డి ఆరోపించారు. శనివారం గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ఎస్‌యుఐ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలోనూ టీడీపీ నాయకులు నిరసన తెలిపారు.

దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలి

ఎస్‌వి వెటర్నరీ వర్సిటీ 12వ స్నాతకోత్సవంలో వక్తలు

ప్రజాశక్తి - క్యాంపస్ (తిరుపతి)

దేశాభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావాలని, వ్యవసాయ రైతులకు అనుబంధంగా ఉండే పాడిపరిశ్రమ ఉత్పత్తులలో అధిక ఆదాయం పొందేలా రైతులకు సహాయ సహకారాలు అందించాలని ఆంధ్రా గవర్నర్ నజీర్ అహ్మద్, కేరళ రాష్ట్ర వైస్‌ఛాన్సలర్ ఎంఆర్ శశీంద్రనాథ్ ఉద్ఘాటించారు. భవిష్యత్‌ను మార్చేశక్తి యువతలో ఉందని, దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. శనివారం ఉదయం శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ ఆడిటోరియంలో 12వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ కులపతి హోదాలో పాల్గొన్నారు. కేరళ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.ఆర్ శశీంద్రనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాన్వొకేషన్ రిపోర్టును యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.పద్మనాభరెడ్డి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిపరిశ్రమ దేశంలోని మహిళలకు దాదాపు 50శాతం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధిని కల్పిస్తోందన్నారు. భారతదేశం అత్యధిక పాల ఉత్పత్తిదారుగానూ, గుడ్ల ఉత్పత్తిలో మూడో స్థానంలో, మాంసం ఉత్పత్తిలో ఆరో స్థానంలో ఉందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆవు ఆధారిత సహజ వ్యవసాయానికి మద్దతు ఇస్తోందన్నారు. దేవతలకు నైవేద్యాలు, భక్తులకు ప్రసాదాలు తయారు చేయడంతో సహా మొత్తం అవసరాల కోసం సేంద్రీయ ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసి ప్రకృతి వ్యవసాయం చేసేలా రైతులను టిటిడి ప్రోత్సహిస్తోందన్నారు. శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వ విద్యాలయం 2023లో దేశంలోని వ్యవసాయ విశ్వ విద్యాలయాలలో ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో 31వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ స్నాతకోత్సవంలో 222 బీ.వి.యస్సీ , 37 బి.టెక్ (డెయిరీ టెక్నాలజీ), 102 పి.జి, 5 పి.హెచ్.డి డిగ్రీలతో పాటు ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులకు 35 బంగారు పతకాలు, 2 రజిత పతకాలు, 1 క్యాష్ బహుమతి, అధ్యాపకులు అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య రవి, రీసెర్చ్ డీన్ ఆచార్య సర్జన్ రెడ్డి, మాజీ డీన్లు ఆచార్య చంద్రశేఖర రావు, ఆచార్య సూర్యనారాయణ, ఆచార్య సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రాధాన్యతా భవనాలు వెంటనే ప్రారంభించాలి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: ప్రాధాన్యతా భవనాలను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేయాలని డిప్యూటీ సిఎం కె.నారాయణస్వామి అన్నారు. అన్ని శాఖల అధికారులు కలసికట్టుగా పనిచేసి గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్‌లో గూడూరు ఎంఎల్ఎ వరప్రసాద్, కలెక్టర్ కె.వెంకట రమణారెడ్డి, జేసీ డికె బాలాజీలతోకలిసి గూడూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. గూడూరు వాసనసభ్యులు వరప్రసాద్ మాట్లాడుతూ జగనన్న లేఔట్లను త్వరగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్‌కల్లా పూర్తవుతుందని గృహ నిర్మాణశాఖ పీడీ వివరించారు. భూమిలేని వారిని గుర్తించి అసైన్‌మెంట్ కమిటీ ద్వారా భూములు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ అధికారులకు సూచించారు. గూడూరు నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 446 పనులు గుర్తించడం జరిగిందని అందులో 106 పనులు పూర్తి చేయడం జరిగిందని సిపిఓ తెలిపారు. పీహెచ్సి భవనాలు పూర్తయిన వాటిని శాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. గూడూరు పట్టణం పరిధిలో ఉన్న చెరువును తుడా సహకారంతో అభివద్ధి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో గూడూరు ఆర్ డి ఓ.కిరణ్ కుమార్, డిఎఫ్ఓ సతీష్ రెడ్డి, సిపిఓ ప్రేమ్ చంద్ర, గహ నిర్మాణ సంస్థ పిడి వెంకటేశ్వరరావు పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ శంకర్ నారాయణ పాల్గొన్నారు

స్విమ్స్‌లో ఆరోగ్యశ్రీ సేవలు యథాతథం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ : రాయలసీమ జిల్లాలకు వైద్యానికి కేంద్రంగా ఉన్న స్విమ్స్ ఆస్పత్రిలో డైరెక్టర్ నిర్ణయాల వల్ల ఆరోగ్యశ్రీ సేవలకు అన్యాయం జరుగుతోందని రోగులు వాపోతున్నారు. డబ్బు చెల్లించాలని రోగులను ఆయా విభాగాల డాక్టర్లు, అధిపతులు ఇబ్బందిపెడుతుండటం గమనార్హం. స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్‌ను రోగులు సంప్రదించగా నిబంధనల మేరకే ఈ విధంగా చేస్తున్నామని చెప్పడం గమనార్హం. దీంతో ఆరోగ్యశ్రీ రోగులు శనివారం ఎమర్జెన్సీ వార్డు వద్ద ధర్నా నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మద్దతు ప్రకటించారు. నాయకులు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవని చెప్పే టిటిడిలో బలవంతపు వసూళ్లు చేయడం దారుణమన్నారు. గతంలో డాక్టర్ వెంగమ్మ డైరెక్టర్‌గా ఉన్నపుడు ఇటువంటివి జ రగలేదని, కొత్తగా టిటిడి జేఈవో సదా భార్గవి డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వసూళ్లు చేపట్టడం అన్యాయమన్నారు. ఆరోగ్యశ్రీని టిటిడి నిర్వీర్యం చేస్తూ పేద రోగులకు వైద్యాన్ని దూరం చేస్తోందన్నారు. ఈ ధర్నాలో రోగులు, బంధువులు నర్శింహులు, కొండయ్య, రెడ్డెప్ప, వెంకటరమణ, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. మొదట్లో చేర్చుకునేటపుడు డబ్బు చెల్లించమని చెప్పలేదని, ఆరోగ్యశ్రీ అని చెప్పి తీరా చేర్చుకున్న తరువాత డబ్బు చెల్లించాలనడం ఇబ్బందిగా ఉందని రోగులు వాపోయారు. ధర్నాతో దిగివచ్చిన స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ అందరికీ ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని.. ఆపరేషన్లు ఉచితంగా చేస్తామని హామీ ఇచ్చారు.

'జగన్ అండ్ కో' రాసలీలలు బయటపెడతాం : వినుత కోటా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: బెంగుళూరు ప్యాలెస్‌లో సీఎం జగన్మోహన్ రెడ్డి, ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు సాగిస్తున్న రాసలీలలను ఆధారాలతో సహా బయటపెడతామని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇంచార్జి వినుత కోటా ఉద్ఘాటించారు. శనివారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వెంకటగిరి నేతన్న నేస్తం సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ప్రజా విధానాలపై కాకుండా పవన్ పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడాన్ని తీవ్రంగా ఖండించారు. వాలంటీర్ వ్యవస్థపై రాష్ట్ర ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేక పవన్ వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడి ఎదురు దాడి చేయడం సిగ్గుచేటన్నారు. బెంగళూరు ప్యాలస్‌లో జగన్, ఆయన మంత్రులు జరిపే రాసలీలలు గురించి కూడా తమకు తెలుసనీ? అవి బయటకు రాకుండా ఓ కర్ణాటక మంత్రికి రూ.200 కోట్లు ముడుపులు ఇచ్చారనీ? వాటిని ఆధారాలతో సహా బయట పెడతామని స్పష్టం చేశారు. జనసేన నాయకులు కొట్టే సాయి ప్రసాద్, దండి రాఘవయ్య, కొప్పల గోపి, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అన్నమయ్య గొప్ప సామాజిక సంస్కర్త

శ్రీసిటీ సాహిత్య సదస్సులో భూమన్

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: ప్రముఖ కవి, తెలుగు పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులు 15వ శతాబ్దంలోని ఓ గొప్ప సామాజిక సంస్కర్త అంటూ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్ (సుబ్రహ్మణ్యం రెడ్డి) అన్నారు. శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీలో 'అన్నమయ్య - సామాజికత' అనే అంశంపై భూమన్ ప్రసంగించారు. సంగీత సాహిత్యాలను మేళవించి సూక్తిరత్నాలను అందించిన వాగ్గేయకారులలో అన్నమయ్య అగ్రగణ్యులని భూమన్ వ్యాఖ్యానించారు. ఆయన కేవలం భక్తి కవి కాదు. భక్తి ద్వారా సంఘ సంస్కరణకు, సామాజిక చైతన్యానికి పాటుపడిన ప్రజాకవి అని చెప్పారు. భూమన్ ఎంపిక చేసిన కొన్ని కీర్తనలను టిటిడి అన్నమాచార్య ప్రాజెక్ట్‌కి చెందిన గాయకులు సరస్వతీ ప్రసాద్ వీనుల విందుగా ఆలపించారు. వాయిద్య కళాకారులు పి.పాండురంగారావు (తబలా), శంకర్ (వయోలిన్), సురేష్ (శతి) సహకారం అందించారు. వారు ఆలపించిన 'తందనాన బ్రహ్మమొక్కటే', 'ఏ కులజుడైన నేమి' తో పాటు మరికొన్ని కీర్తనలు శ్రోతలను విశేషంగా అలరించాయి. భూమన్‌తో పాటు టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టుకు చెందిన విశిష్ట కళాకారులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సాదర స్వాగతం పలికి సత్కరించారు. శ్రీసిటీలో స్థానిక కళాకారులను ప్రోత్సహిస్తూ సాహిత్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం యొక్క ఉద్దేశ్యాన్ని ఆయన క్లుప్తంగా వివరించారు. కార్యక్రమానికి పీఆర్వో పల్లేటి బాలాజీ నేతత్వం వహించారు.

'దిశ' యాప్ ఫిర్యాదుకు స్పందన

తిరుపతి సిటీ :

తాను ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ తీరుపై అనుమానస్పదంతో దిశ యాప్ ను ఆశ్రయించిన ఓ మహిళను పోలీసులు కాపాడిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తిరుపతి జిల్లా, సూళ్లూరుపేటలో ఓ శుభకార్యానికి వెళ్లిన బాధిత మహిళ తిరిగి ఇంటికి వెళ్లేందుకు ఈ నెల 20న సాయంత్రం 4:30 గంటల సమయంలో సూళ్లూరుపేట పట్టణం, షార్ వై జంక్షన్, ఆటో స్టాండ్ వద్ద ఆటో కోసం ఎదురుచూస్తోంది. అదే సమయంలో ఒక ఆటో ఆమె వద్దకు వచ్చి ఆపి, తన ఆటో కరిజాత గ్రామానికి వెళుతున్నాదని ఎక్కమని చెప్పాడు. ఆ మహిళ కూడా అదే గ్రామానికి వెళుతుండడంతో అతని ఆటో ఎక్కింది. వేరే ప్రయాణికులను ఎవరిని ఎక్కించుకోకుండా ఆటో బయలుదేరింది. కొద్ది దూరం వెళ్ళిన తర్వాత ఆటో డ్రైవర్ దురుద్దేశంతో కరిజాత గ్రామానికి వెళ్లేదారిలో కాకుండా మరొక దారిలో ఆటోను మళ్ళించాడు. మహిళకు అనుమానం వచ్చి ఆటో డ్రైవర్ను ప్రశ్నిస్తే, సమాధానం చెప్పకుండా ఆటో వేగాన్ని పెంచాడు. డ్రైవర్ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో వేగంగా పరుగులు తీస్తున్న ఆటో నుండి మరో ఆలోచనే లేకుండా మహిళ బయటికి దూకేసింది. రక్త గాయాలు అయినప్పటికీ తక్షణమే తన సెల్ ఫోన్ నుండి దిశా ఎస్ ఓ ఎస్ కి కాల్ చేసి ఫిర్యాదు చేసింది. సమాచారం అందుకున్న సూళ్లూరుపేట పోలీసులు తక్షణమే స్పందించి, సంఘటన స్థలానికి చేరుకుని తీవ్ర గాయాలైన మహిళను గుర్తించి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి రక్షించారు. బాధిత మహిళ నుండి ఆటో డ్రైవర్ వివరాలను సేకరించి, అతను కూడా కరిజాత గ్రామానికి చెందిన దయ్యాల కేశవులుగా గుర్తించారు. బాధిత మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఆటో డ్రైవర్ పై సూళ్లూరుపేట పోలీసులు కేసు నమోదు చేసి, పరారీ లో ఉన్న ఆటో డ్రైవర్ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. సూళ్లూరుపేట పోలీసులను ఆదర్శంగా తీసుకొని, తిరుపతి జిల్లాలోని మిగతా పోలీసులందరూ కూడా ఉత్తమ పనితీరును కనబరుస్తూ..జిల్లా ప్రజల నుండి ప్రేమానురాగాలను పొందుతూ, వారికి మెరుగైన సేవలను అందించి రాష్ట్రంలోనే తిరుపతి జిల్లా పోలీసులను అత్యుత్తమంగా నిలపాలని జిల్లా ఎస్పీ అభిలాషించారు.

ఓటర్ల సర్వే సకాలంలో చేపట్టాలి : కమిషనర్



తిరుపతి టౌన్ : ఓటర్ల సర్వేను సకాలంలో పద్ధతి ప్రకారం చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్, తిరుపతి నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి హరిత సూచించారు. తిరుపతి నియోజకవర్గం ఎమ్మార్ పల్లె 20వ డివిజన్లోని వాసవినగర్లో శనివారం తిరుపతి నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, తిరుపతి అర్బన్ ఎమ్మార్వోతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న బి.ఎల్.ఓ (బూత్ లెవల్ ఆఫీసర్లు) లతో కలిసి ఓటర్ల సర్వేను పరిశీలించారు. బూతులో 1500 ఓట్లు మించితే పక్క ఓటర్ బూతుకు మార్చేలా ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. ఒకే డోర్ నంబర్ పై పదుల సంఖ్యలో నమోదైన ఓటర్లు వుంటె, వాటినన్నింటిని క్షుణ్ణంగా పరిసిలించి, సరైనవేనని ఆధారాలతో సరి పోల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట తిరుపతి అర్బన్ ఎమ్మార్వో వెంకటరమణ, డిప్యూటీ తాసీల్దార్ జీవన్, బిల్వోలు పాల్గొన్నారు.

ఫ్రీ లెఫ్టుల వద్ద సుందరీకరణ చేపట్టండి

మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటివల ఫ్రీ లెఫ్టుల వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను శనివారం పరిశీలిస్తూ ఫ్రీ లెఫ్టులను పూర్తి చేసేందుకు పనులను వేగవంతం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి లీలామహాల్ కూడలి వద్ద ఏర్పాటు చేస్తున్న జింకల ప్రతిమలను పరిశీలిస్తూ ప్రజలు రహదారులపై ప్రయాణించేటప్పుడు ఆహ్లాదకరంగా, అందంగా వుండేలా ప్రతిమలను, పరికరాలను ప్రతి కూడల్లలో, శ్రీనివాస సేతు క్రింద అటు, ఇటు రోడ్లకి మధ్య భాగంలో అమర్చడం, గ్రీనరీని పెంపొందించడం చేయాలన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ రవీంధ్ర రెడ్డి, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి పాల్గొన్నారు.

రక్షక భక్షులు

ప్రజా'దృష్టి'

ప్రజాశక్తి-తిరుపతి సిటి : రక్షకభటులు అంటే పోలీసులు. శాంతిభద్రతలను కాపాడడం. ఆపదలో ఉన్న వారిని రక్షించడం వీరి విధి. ఇందులో అనేక విభాగాలు ఉన్నాయి. ఈ మధ్య కాలంలో రక్షకులు కాస్త భక్షకులుగా మారుతున్న వైనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. అధికారంలో ఉన్న వారు వీరిని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలనే కాదు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజాస్వామ్యానికి పాతరవేసి, అక్రమాలు, అన్యాయాలను అరికట్టాల్సిన వారిచేతనే తమను ప్రశ్నించే వారిపై ఉక్కపాత్ర వేస్తోంది. సిబిఐ, ఈడి, లెఫ్టనెంట్, గవర్నర్ల వ్యవస్థను అడ్డుపెట్టుకుని దాడులు చేస్తోంది. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా..? అనే చందాగా రాష్ట్ర ప్రభుత్వమూ ఏమీ తక్కువ తినలేదు. రక్షక భటులు కాస్తా బూర్జువా రాజకీయ పాలకుల వల్ల రక్షక భక్షులుగా మారుతున్న దారుణ పరిస్థితులు నేడు దాపురించాయి. ఇందులో తిరుపతి జిల్లా మరో అడుగు ముందుకేసింది. అధ్యాత్మిక, విజ్ఞాన కేంద్రాలుగా పేరుగడించిన ఈ జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలీసుల వ్యవహారశైలి వివాదస్పదంగా మారింది. వెంకటగిరిలో ఓ ఎస్ఐ, శాస్త్ర, సాంకేతిరంగంలో దూసుకెళ్లుతూ, ఇటీవల చంద్రయాన్-3ని విజయవంతంగా ప్రయోగించి ప్రపంచస్థాయిలో దేశం కీర్తిని మరింత రెపరెపలాడించిన ఇస్రో నెలకొల్పిన సూళ్లూరుపేటలో సిఐ తీరు, ప్రపంచంలోనే పేరుగడించిన తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రంలోని పలువురు సిఐలు, ఎస్ఐలు, డిఎస్‌పి స్థాయి అధికారులు వ్యవహారశైలి అలాగే ఉంది. దక్షిణ కైలాసంగా పేరుగడించిన శ్రీకాళహస్తి వన్‌టౌన్ సిఐ మహిళగా ఉండి కూడా సాటి మహిళల పట్ల ఆమె వ్యవహరిస్తున్న తీరు ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రజాస్వామ్య పద్దతిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కొంతమందిపై సిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్నారని, అధికారపార్టీ మెప్పు పొందేందుకు నడిరోడ్డుపై నిరసన చేస్తున్న వారిపై దాడి చేయడం, ఓ వ్యక్తిని మీడియా ఎదుటే చెంపలు పగలగొట్టడం శోచనీయం. దీనిపై జనసేనాధిపతి పవన్‌కళ్యాణ్ స్వయంగా తిరుపతికి వచ్చి సిఐ తీరుపై ఎస్‌పికి ఫిర్యాదు చేస్తే, గంటల వ్యవధిలోనే ఆ సిఐని వెనుకేసుకొస్తూ, మా వారిది తప్పేమిలేదు అనేలా వ్యవహరించడం నేటి ప్రజాస్వామ్యంలో అమలవుతున్న దౌర్భాగ్యం.

గతంలో తిరుపతి కేంద్రంగా ఓ ప్రముఖ పత్రికలో నేరాలు-ఘోరాలు వార్తలను అందించే ఓ పాత్రికేయుడిని తమకు అడ్డుగా ఉన్నాడని బావించి గంజాయి కేసులో అక్రమంగా ఇరికించి, జైలు పాలు చేసి, ఆఖరికి అదే జైలులో తీవ్ర అనారోగ్యం పాలై, ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన ఘటన జిల్లా వాసులకు ఎరుకే. ఒకటి కాదు, రెండు కాదు ఇలాంటివి కోకొల్లాలు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న ప్రజావ్యతిరేక తీరును ఎవ్వరైనా ప్రశ్నిస్తే చాలు వారిపై అక్రమకేసులు, అరెస్టులు తప్పవు, ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన తెలియచేస్తామని వామపక్షాలు, ఇతర ప్రతిపక్షాలు పిలుపునిస్తే చాలు ఆ ముందు రోజే సంబంధిత నాయకులు ఇంటి వద్ద పోలీసులు పెద్ద ఎత్తున పహారా తప్పదు, గృహనిర్భందాలకు దిగి, అడుగు బయటపెట్టనిస్తే ఒట్టు. పాలకుల తీరును గమనించిన కొంతమంది పోలీసు అధికారులు స్టేషన్లనే సెటిల్‌మెంట్ సెంటర్లుగా మార్చుతూ, నిత్యం మద్దిస్తాలు, రాజీలతో రాజకీయ పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు. అన్యాయం జరిగిందని స్టేషన్ మెట్టు ఎక్కిన వారికి న్యాయం జరగకపోగా, వారిపైనే అక్రమంగా కేసులు పెడుతున్న వైనం షరామామూలే. ఇకనైనా రక్షకభటులు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని పలువురు మేధావులు కోరుతున్నారు.

శ్రీసిటీని సందర్శించిన ఏపీ చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ



సత్యవేడు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత, జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె.సునీత శుక్రవారం సాయంత్రం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆమెకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామిక నగరం ప్రగతి, తాజా పరిణామాలను వివరించారు. ఆమె ఎంతో ఆసక్తితో శ్రీసిటీలోని వివిధ అంశాలపై ఆరా తీశారు. టోరే ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమను సందర్శించారు. అనంతరం ఆమె శ్రీసిటీలోని పలు పరిశ్రమల సీఈఓ లతో సమావేశమై చర్చించారు.

ఆగస్టు 31 వరకు ప్రత్యేక డిపాజిట్ మేళా

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: భారత ప్రభుత్వ సంస్థలు అందిస్తున్న అవకాశంలో భాగంగా స్థానిక జీ కారు వీధిలోని రెప్కో బ్యాంక్ నగర ప్రజలకు వ్యాపారులకు, కస్టమర్లకు ఓ సువర్ణ అవకాశం ఇస్తుంది. నేటి నుంచి ఆగస్టు 31వ తేదీ వరకు ప్రత్యేక డిపాజిట్ల మేళాను సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ పి తెన్నావన్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెప్కో బ్యాంక్ భారత ప్రభుత్వ సంస్థలు అందిస్తున్న సువర్ణ అవకాశంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ అందించనుందన్నారు. ఈ స్కీములో వద్ధులకు 400 రోజులకు గాను 8.25 శాతం, ఇతరులకు 7.75 శాతం అందిస్తున్నామన్నారు. అలాగే మహిళలకు ప్రత్యేకమైన మహిళా డిపాజిట్ స్కీమును 18 నెలలకు గాను 7.65 శాతం చొప్పున అందిస్తున్నామని తెలిపారు. వివరాలకు రెప్కో బ్యాంక్ ఫోన్‌నంబర్లు 0877 - 2258802, 9490181510 లను సంప్రదించాలని కోరారు.

కుష్టు వ్యాధిపై అవగాహన తప్పనిసరి

ప్రజాశక్తి-కేబీపీపురం: కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో శనివారం స్కోప్ సంస్థహెల్త్ వర్కర్ మదర్ థెరిసా ఆధ్వర్యంలో కలత్తూరులో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ నిర్మల, ఏఎన్‌ఎం సావిత్రి, ఆశా వర్కర్ సరళ పాల్గొన్నారు.

అధికారుల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-బాలాయపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి బాధ్యతగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అధికారులు, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలకు నిరీక్షణ తప్పడం లేదు. శనివారం మండల కేంద్రంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ప్రజలు 10 గంటలకే కేటాయించిన సమయానికి చేరుకున్నా.. అధికారులు మాత్రం 11 గంటల వరకు రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కనీసం సచివాలయం సిబ్బంది సైతం రాకపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ముఖ్యమంత్రిని కలిసిన యనమల ప్రసాద్

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: వెంకటగిరిలో శుక్రవారం జరిగిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సభలో బుచ్చినాయుడుకండ్రిగ మండలానికి చెందిన సోషల్ మీడియా కోకన్వీనర్ యనమల ప్రసాద్ కలిశారు. తనకు సహకరించిన ఎంపీ డాక్టర్ మద్దెల గురుమూర్తి, జిల్లా వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ కిషోర్, జిల్లా వైసీపీ కో కన్వీనర్ వేలూరు రాకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

నీతిమాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు

ప్రజాశక్తి-గూడూరు రూరల్: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివద్ధి, పాలసీలు గురించి మాట్లాడితే పెళ్లిళ్ల గురించి జగన్ మోహన్ రెడ్డి నీతి మాలిన వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావ్ అన్నారు. గూడూరు నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక జగన్ మోహన్‌రెడ్డి చెత్త వాగుడు వాగుతున్నారన్నారు. ఏ ఒక్క వాలంటీరుకు ఐడి కార్డు లేదని.. సేకరిస్తున్న విషయాలు ఎక్కడికి వెళ్తున్నాయో చెప్పాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. సమావేశంలో పట్టణ ఉపాధ్యక్షులు, కార్యదర్శులు అవినాష్, సనత్, సాయి, శ్రీనాథ్, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా నాయకుడికి ఘన సత్కారం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు, తానా తెలుగు మహాసభలు, అమెరికా పర్యటన ముగించుకుని విచ్చేసిన నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్‌ను ఆయన స్వగృహం వద్ద కలిసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి ధనంజయనాయుడు, చిత్తూరు పార్లమెంటరీ టీఎన్టీయూసీ అధ్యక్షుడు రావిళ్ల మాధవనాయుడు, చిత్తూరు పార్లమెంట్ ముదిరాజు సాధికారక కన్వీనర్ ఉమాపతి రావు, నగరి నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాతయ్య, ఆర్గనైజ్ సెక్రటరీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులకు శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి–కరకంబాడి మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అధ్యాపకులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ జి. వెంకటరమణతో డిస్ట్రిబ్యూటెడ్ డివోస్ అటాక్స్ ' అనే అంశంపై ప్రయోగాత్మక తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జేఎన్టీయూఏ అనంతపురం వారి సహాయ సహకారాలతో ఐదు రోజులపాటు అధ్యాపకులకు సైబర్ సెక్యూరిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఐఐటి ప్రొఫెసర్ వెంకటరమణను ప్రిన్సిపల్ మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగఅధిపతి డాక్టర్ ఆర్. స్వాతి, ఐటి విభాగాధిపతి డాక్టర్ మురళీకష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

భళా..బుట్ట భోజనం..!

సుబ్బయ్య గారి హోటల్

26న తిరుపతిలో ప్రారంభం

ప్రజాశక్తి-తిరుపతి సిటి

68 ఏళ్ల చరిత్ర ఉన్న సుబ్బయ్య గారి హోటల్ ఇప్పుడు తిరుపతిలో అడుగుపెట్టింది. కాకినాడ వెళ్తే తప్పకుండా సుబ్బయ్యగారి హోటల్‌లో భోజనం చేయాలని చెబుతారు. సుమారు ఆరు దశాబ్దాలుగా ఆహార ప్రియుల అభిమానం చూరగొన్న ఈ హోటల్ హైదరాబాద్‌లోనూ అడుగుపెట్టింది. గత మే 28న అమీర్‌పేటలోనూ కొత్త శాఖను ఆరంభించింది. అంతకుముందే కూకట్‌పల్లి, మలక్‌పేట, కొండాపూర్ ప్రాంతాల్లో శాఖలను ఏర్పాటు చేసింది. సుబ్బయ్యగారి హోటల్‌కు దాదాపు 68 ఏళ్ల ఘన చరిత్ర ఉంది. ప్రకాశం జిల్లా నుంచి కాకినాడకు వలస వచ్చిన సుబ్బయ్య 1950లో పది మందితో కలసి కాకినాడలో చిన్న మెస్ ఏర్పాటు చేశారు. అప్పట్లో ప్లేటు భోజనం కేవలం 50 పైసలకు విక్రయించేవారు. 1955లో ఈ మెస్‌ను 'శ్రీకష్ణ విలాస్' పేరుతో హోటల్‌గా మార్చారు. ఉభయ గోదావరి జిల్లాలోనే ఫేమస్ శాఖాహార హోటల్‌గా పేరొందిన ఈ హోటల్ హైదరాబాద్‌లో అడుగుపెట్టిన కొద్ది రోజుల్లోనే ఆహార ప్రియుల మనసు దోచుకుంది. ఈ హోటల్‌ను ఏర్పాటు చేసిన సుబ్బారావు కస్టమర్లను ఎంతో మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తూ కడుపు నిండా భోజనం పెట్టేవారు. దీంతో కస్టమర్లు ఆ హోటల్‌ను 'సుబ్బయ్య హోటల్' అని పిలిచేందుకే ఇష్టపడేవారు. చివరికి ఆ పేరే బ్రాండ్‌గా మారింది. 'సుబ్బయ్యగారి హోటల్'గా ఆహార ప్రియుల మనసు దోచుకుంటోంది.

నోరూరించే ఆవకాయలు..!

హైదరాబాద్‌లో తొలి శాఖను కూకట్‌పల్లిలో ప్రారంభించారు. ఈ హోటల్ ఆంధ్ర వంటకాలకు పెట్టింది పేరు. ముఖ్యంగా పునుగుల కూర భలే రుచిగా ఉంటుంది. అలాగే.. ఇక్కడ బుట్ట భోజనం భలే ఫేమస్. రూ.315 పెట్టి బుట్ట భోజనం కొనుగోలు చేస్తే ముగ్గురికి సరిపోతుంది. ఇందులో 12 రకాల వంటకాలను ఇస్తారు. ఇక్కడికి వెళ్లే కస్టమర్లను సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆహ్వానిస్తారు. రాగి గ్లాసుల్లో మంచి నీళ్లు ఇస్తారు. అరటి ఆకుల్లో వివిధ రకాల స్వీట్లు, పులిహోరా, పుదీనా రైస్, వెజ్ బిర్యానీ వంటివి వడ్డిస్తారు. బూరెల్లో నేయి వేసి మరీ ఇస్తారు. మీకు ఓపిక ఉండాలేగానీ...30 రకాల వంటకాలను ఒకేసారి రుచిచూడొచ్చు. చివర్లో తాగేందుకు చల్లని మజ్జిగా, కిళ్లీ ఇస్తారు. కూకట్‌పల్లి సుబ్బయ్య హోటల్ ధరల ప్రకారం.. సింగిల్ మీల్స్ రూ.105. ఇందులో 8 రకాల కూరలు, వంటకాలు ఇస్తారు. ఫుల్ మీల్స్ రూ.210, ఇందులో 30 రకాల వంటకాలను వడ్డిస్తారు. సింగిల్ మీల్స్ 8 రకాలు. బుట్టభోజనం 12 రకాలు. జీడిపప్పు బూరి, బిర్యానీ, పులిహోర, ముంత పెరుగు, బెల్లం గారెలు, గుత్తి వంకాయ, దొండకాయ, నేతి బూరెలతో పాటు సుమారు వివిధ రకాల గోదావరి రుచులను ఒకేసారి ఆస్వాదిస్తూ తినొచ్చు. త్వరలో (ఈ నెల 26న) తిరుపతిలో కూడా ఈ శాఖను ప్రారంభించనున్నట్లు ఆ హోటల్ తిరుపతిశాఖ మేనేజింగ్ డైరెక్టర్లు ఎం.కృష్ణకుమార్, వై.రాజేష్ సంయుక్తవంగా 'ప్రజాశక్తి'కి తెలిపారు. రెస్టారెంట్, స్వీట్స్, బ్యాంకెట్ హాల్, ప్రీమియమ్ రూమ్స్‌తో ఈ నెల 26న తిరుపతిలోని పద్మావతిపురంలో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు. దీన్ని ఆహారప్రియులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-గూడూరు టౌన్: తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ కలిగిన తపాలా జీవిత బీమాతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గూడూరు పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్.ఎస్.కుమార్ పేర్కొన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితమైన తపాలా జీవిత బీమాకు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అందరూ అర్హులని తెలియచేశారు. ప్రస్తుతం ఈ పాలసీల పునరుద్ధరణ చేపడుతున్నామని తెలిపారు. ఏ కారణం చేత అయినా చెల్లింపులు చేయని వారు సమీప పోస్ట్ ఆఫీస్‌లో సంప్రదించి వారి పాలసీని పునరుద్ధరింప చేసుకోవచ్చని తెలిపారు. ఆగస్టు 31 లోపు పునరుద్ధరణ చేసుకోని పాలసీలకు వారు కట్టాల్సిన పెనాల్టీ సొమ్ములో 25 నుంచి 30 శాతం వరకు రాయితీ ఇస్తున్నారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తిరుమలనగర్‌లో 104 సేవలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా తీసుకొచ్చిన 104 సేవలను ప్రజలు వినియోగించుకోవాలని మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి స్రవంతి పిలుపునిచ్చారు. శనివారం తిరుమల నగర్ గ్రామపంచాయతీ లోని తిరుమల నగర్‌లోని కమ్యూనిటీ హాల్లో బిపి, షుగర్, థైరాయిడ్, గర్భిణులతో హైరిస్క్ కేసులను, కంటి వెలుగు కార్యక్రమంతో పరీక్షలు నిర్వహించి మందులను అందించారు.

సైన్స్ ల్యాబ్ పరికరాల వితరణ

ప్రజాశక్తి-ఓజిలి: ఆర్మేనుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సుమారు రూ.12 లక్షలు విలువైన సైన్స్ ల్యాబ్ పరికరాలను భట్లకనుపురు గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త గున్నం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు గున్నం మధుసూదన్ రెడ్డి, రాధారెడ్డి దంపతులు బహూకరించిన పరికరాలను సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గున్నం సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు మధుసూదన్ రెడ్డి, గున్నం రాధారెడ్డి దంపతులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల కోసం కృషి చేస్తుండటం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, ఎంపీటీసీ రఘురామరాజు , కో ఆప్షన్ సభ్యులు షేక్‌ఖాదర్ బాషా, ఎంఈవో శైలజ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసు నిర్బంధాలు అప్రజాస్వామికం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసిపి ప్రభుత్వం పోలీసులచే చేయిస్తున్న ప్రతిపక్షాల నిర్బంధాలు అప్రజాస్వామికమని విపక్ష పార్టీల నాయకులు మండిపడ్డారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో విపక్షాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్కడ పర్యటించినా ఆ ప్రాంతంలో విపక్ష నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేయడం సరికాదన్నారు. ప్రజా ఉద్యమాలపై అణచివేత ధోరణి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ఈ విధానానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రానున్న ఎన్నికల్లో ఇదే వారికి చెంపపెట్టులా మారుతుందంటూ హెచ్చరించారు. టిడిపి నాయకులు రాంబాబు, సీపీఐ నాయకులు శివ, చందమామల కోటయ్య, జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్, రామచంద్రయ్య, మణి, కుమార్, రమేష్ పాల్గొన్నారు.

'మా భూమిలో చొరబాట్లు ఆపండి'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: అత్తా మామలతో పాటు భర్తనూ కోల్పోయాను.. నా ఇద్దరు బిడ్డలకు ఆదరవుగా ఉన్న మూడెకరాల దరఖాస్తు భూమిలో కొందరు చొరబాట్లకు దిగుతున్నారు. అన్నివిధాలా పోరాడి అలసిపోయిన తనకు ప్రభుత్వం అండగా నిలవాలని, మామ ఆస్తికి రక్షణ కల్పించాలంటూ శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లి గ్రామానికి చెందిన మెరిమి సునంద శనివారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మీడియా ఎదుట వాపోయింది. సునంద కథనం మేరకు. శ్రీకాళహస్తి మండలం గుంటకిందపల్లికి చెందిన మల్లాం సునంద భర్త కష్ణమూర్తి కొంతకాలం కిందట మతి చెందారు. వీరికి గుంటకిందపల్లి గ్రామ లెక్కదాఖలా సర్వేనెంబరు 8-1లో 2.95 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమి సునంద మామ మల్లం సుబ్బరామయ్య పేరున 1996లో పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేశారు. ఈ భూమిలో ఆయన ఆరుతడి పంటలు పండించే వారు. అయితే వీరికి తెలియకుండానే రెవెన్యూ అధికారులు శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన వెంకటేష్ భార్యలు ఏలూరు దేవి, ఏలూరు పరమేశ్వరి పేరున దొంగ పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేశారు. ఈ సమస్యపై సుబ్బరామయ్య అధికారుల చుట్టూ తిరిగి తిరిగి మానసికంగా కుంగిపోయి 2013లో మరణించాడు. ఆ తరువాత 2017లో సుబ్బరామయ్య భార్య మతి చెందింది. ఇక సునంద భర్త కష్ణమూర్తి 2021లో కరోనా బారినపడి ఆస్పత్రిలో మృతిచెందారు. అప్పుడే సునందకు, ఆమె కుమారునికి కరోనా వ్యాధి సోకింది. ఈ భూ సమస్యపై సునంద పలు పర్యాయాలు కలెక్టరు, ఆర్డీవోకు ఫిర్యాదు చేసింది. శ్రీకాళహస్తి తహశీల్దారు స్పందించి విచారించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. విచారణ పూర్తయ్యే వరకు ఇరువర్గాలు ఆ పొలంలోకి ప్రవేశించకూడదని ఆదేశించారు. అయితే గత రెండు నెలల కాలంగా వెంకటేష్ కుటుంబ సభ్యులు మా పొలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి అక్రమ కట్టడాలు చేపడుతున్నట్లు వాపోయారు. రెవెన్యూ అధికారుల దష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని వాపోయారు. అసలు బీసీ కుటుంబానికి చెందిన వారికి ఎస్సీల పేరిట ఎలా పట్టాలు మంజూరు చేస్తారని సునంద ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు. సునంద కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో రెట్టింపు ఉత్సాహం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంగళం ప్రాంత అభివద్ధికి ఎంతగానో కషి చేశారని, సీఎం జగన్ మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుండంతో 2024 ఎన్నికల్లో మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తామని సప్తగిరి కాలనీ పంచాయతీ ఇన్‌ఛార్జి, ఉపసర్పంచ్ వసంతు అశోక్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సప్తగిరి కాలనీ పంచాయతీలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడపకు గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ సప్తగిరి కాలనీ పంచాయతీ అభివద్ధికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అవసరమైన నిధులు విడుదల చేయించారని చెవిరెడ్డి లక్ష్మీ తెలిపారు. ఇక్కడి ప్రజలు వైసిపి ప్రభుత్వ పాలనపై సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, వైస్ ఎంపిపి మాధవరెడ్డి, సర్పంచ్ కెఎస్.నాగభూషణమ్మ, మంగళం డివిజన్ వైసీపీ అధ్యక్షులు ప్రళయకావేరి నారాయణరెడ్డి, వార్డు మెంబర్లు దీపశ్రీ, మురగ, మహేశ్వర్ రెడ్డి, మొహమ్మద్ ఖాసిం, రణధీరపురం సర్పంచ్ పి.లీలావతి, పంచాయతీ వైసిపి ఇన్‌ఛార్జి పీఎం లక్ష్మీనారాయణ, ఉప సర్పంచ్ మల్లెమొగ్గల ఉమాపతి, మంగళం పంచాయతీ ఉపసర్పంచ్ బైరెడ్డి రమేష్, తిరుమలనగర్ గ్రామపంచాయతీ ఇన్‌ఛార్జి గుండ్రాజు శివశంకర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



జగనన్న సంక్షేమ పథకాలే పేదలకు రక్ష

తొట్టంబేడు: ప్రజాసమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం గడపగడప కార్యక్రమం నిర్వహించారని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన తొట్టంబేడు పంచాయతీలోని బంగారమ్మ గుడి కాలనీలో గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాయా లేదా ఇంటింటికీ వెళ్లి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వాసుదేవ నాయుడు, ఎంపీపీ ఉన్నం నిర్మల, సర్పంచ్ సుబ్బయ్య, భాస్కర్, సబీర్ బాష, గంగాధరం, పజిల్, సందీప్ రెడ్డి, చెంగలరాయులు, వినోద్, పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.84 లక్షల పరిహారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టు శనివారం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్‌తో రూ.84.50 లక్షల పరిహారం అందేలా చేసింది. శ్రీకాళహస్తికి చెందిన కేవీ శివ 2021లో గుజరాత్ రాష్ట్రం మహీపాల్ జిల్లా గోదార్ వద్ద కారులో ప్రయాణిస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి మతి చెందాడు. దీంతో ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కి వ్యతిరేకంగా కేవీ శివ కుటుంబ సభ్యులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కక్షిదారుల తరపున న్యాయవాది ఎన్ శారద వ్యవహరించారు. కేసు పరిష్కారమైన సందర్భంగా కక్షి దారులకు ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ మేనేజర్ ఆర్ బాలాజీ, అసిస్టెంట్ మేనేజర్ జ్యోతిలక్ష్మితో శ్రీకాళహస్తి 12 అదనపు జిల్లా జడ్జి అన్వర్‌బాషా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జడ్జి అన్వర్‌బాషా మాట్లాడుతూ స్పెషల్ లోక్ అదాలత్ లో ఎంవీఓపీ కేసులు, ల్యాండ్ ఇష్యూపై స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించినట్టు తెలిపారు. ఇందులో ఓఎంవీఓపీ కేసును రూ.84.50 లక్షలతో పరిష్కరించినట్టు చెప్పారు. ప్రత్యేక లోక్ అదాలత్ ను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

In the Court of the Senior Civil Judge : Gudur
E.P.No. 34 / 2022
O.S.No. 9 / 2020

Oduru Radha Reddy - D.H.R
Vs
K. Nagamani @ K.N. Nagamani - J.D.R

వేలం ప్రకటన

పై నెంబరు డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే3-8-2023దిన ఉదయం 10.30 గంటల** నుండి సాయంత్రం 5 గంటల లోపల పై కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాట దారులు ఎవ్వరైనా వేలం పాటలో పాల్గొనవచ్చును.

SCHEDULE

Nellore District, Gudur District Registration, Gudur Sub Registration, Manubolu Mandal, Manubolu Village, Patta No. 515, Survey No.220/2A, Kodandaramapuram area, A.C.158.39 Cents Therein 5 1/2 Ankanams or 44 Sq.Yds site and Therein 360 sft A.C.C. Constriction with all easementary rights with in the following **boundaries: - East :** Vendor's Accshop on NH5 Road, **South:** Vacant site of Makala Padma, **West:** Vendor's Thatched house and iste, **North:** Vendor's Vacant Site.

DHR Value **Rs.10,00,000/-**
Ameena Value **Rs.12,00,000/-**

A.V. రాఘవరెడ్డి,
డిక్రీ హోల్డరు తరపు న్యాయవాది,
గూడూరు.

ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడి మృతి

ప్రజాశక్తి-బాలాయపల్లి: రాపూరు–సైదాపురం రోడ్డు మార్గం తిప్పిరెడ్డిపల్లి మలుపు వద్ద ద్విచక్రవాహనాన్ని ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొనడంతో శనివారం వెంకటేశ్వర్లు (33) అనే యువకుడు అక్కడికక్కడే మతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. బాలాయపల్లి మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు రాపూరు మండలం తుమాయి గ్రామానికి వెళ్లి తిరిగి ఇంటికి వెళుతుండగా సైదాపురం మండలం తిప్పిరెడ్డిపల్లి గ్రామ మలుపు వద్ద బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మతదేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా రామచంద్రారెడ్డి పుట్టినరోజు

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరులో సర్పంచ్ రామచంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ సతీమణి మధురెడ్డి కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం వేయి మంది భక్తులకు అన్నదానం చేశారు. ఆమె మాట్లాడుతూ తన భర్త రామచంద్రారెడ్డి యాత్రలో ఉన్నా.. అదే అభిమానం, ఆదరణ చూపిన పార్టీ శ్రేణులను పేరు పేరున అభినందించారు. రామచంద్రారెడ్డి పంచాయతీ కార్మికుల కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచారని.. అలాగే పలు సేవా కార్యక్రమాలతో ముందుకెళుతున్నామని.. ప్రజలందరికీ ఆశీస్సులు కావాలని కోరారు.

అధ్యాపకులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకులకు అటోనమీ అండ్ క్వాలిటీ మెజరు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ విజయబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఏ విధంగా నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ప్రవేశపెట్టి యూనివర్సిటీతో అనుబంధంగా ప్రాజెక్టులను తయారు చేయించి, విద్యార్థులతో విజయవంతంగా కోర్సును ఎలా పూర్తి చేయాలో వివరించారు. విద్యా పరమైన, సాంకేతిక, కళాశాల అభివద్ధికి సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. దేవస్థానం విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లు డాక్టర్ నారాయణమ్మ, డాక్టర్ మహాదేవమ్మ, డాక్టర్ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి. సత్యనారాయణ, అటానమీ కోఆర్డినేటర్స్ డాక్టర్ పి.భాస్కరుడు, డాక్టర్ ఉమారాణి, డి. పరమేశ్వర, టీటీడీ విద్యా శాఖ అడ్వైసర్ డాక్టర్ ఎల్ ఆర్. మోహన్ కుమార్ రెడ్డి, డాక్టర్ వై. మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనాల ప్రారంభం

ప్రజాశక్తి - ఓజిలి: రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ నూతన భవనాలను సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య శనివారం ప్రారంభించారు. ఓజిలి మండలంలోని ఆర్మేనుపాడు గ్రామంలో జడ్పిటిసి సభ్యులు గుంటమడుగు రవీంద్రరాజు, ఎంపీడీవో రజినీకాంత్ ఆధ్వర్యంలో ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థతో మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతి పోలయ్య, ఉప సర్పంచ్ గుంటమడుగు సుకుమార్ రాజు, తహశీల్దారు శివరామ సుబ్బయ్య, వైస్ ఎంపీపీ ప్రసాద్ నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

In the Court of the Xth Addl. District Judge: Tirupati
O.S.No. 46 of 2018

Between:
Dr. P.Vani ...Plaintiff
And
Smt. B.Lakshmi Kanthamma (died) & Others ...Defendants

Suit Summons to Defendants No.6 and No.7

To
D6) Smt. K.Sathya Rekha W/o K.Gopala Krishna D/o Late B.Lakshmi Kanthamma
D7) Smt. Latha W/o Kannayya, D/o Late. B.Lakshmi Kanthamma
Both are Residing at D.No. 4-1-33B, Patnool Street, Tirpati Town, Tirupati District

Plaintiff filed a Suit against the defendants for Declaration of title and permanent Injunction of the Suit Schedule property the plaintiff has taken steps to serve Suit Summons to Defendants No.6 and No.7 to attend before the Hon'ble court on 07.08.2023 at 10.30 A.M. either directly or through your councel failling which the matter will be decided exparte.

Schedule: Chittoor District - Tirupati Sub district, Tirupati Rural Mandal, No.49 Avilala Village Accounts, S.No.325/8, 326/4, 326/3 Sri Bapuji Cooperative House Building Society, Plot No.10 along with site on the Southern side etc bounded on: **East:** 20 feet Road, **South:** Lands of Others, **West:** Site of Society, **North:** Plot No.9 Measuring East-West: 60 feet mts (18.300), North - South on the Eastern Side 61 feet mts (18.605), North - South on the Western side 55 feet mts (16.775) Ad measuring Sq.ft 3480 or Sq.yrds 386.6, Along with Compound wall and a shed.

Hearing Date: 07.08.2023

N.MANOHAR, M.A., B.L.,
Advocate, Tirupati